
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 6 డిసెంబరు 2024


## మహిళా సాధికారత, ఆర్థిక స్వలంబన పెంపొందించాలి......

## : మంత్రి దామోదర్ రాజనర్సింహ






మిగతా 5లో


## హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ ప్రారంభం



పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి


మిగతా 8లో


## మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉంది : కలెక్టర్

- మహాలక్ష్మి పథకం మహిళల పాలిట వరం మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్
- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల మదినిలిచూర గొన్న పథకం కలెక్టర్
- జిల్లాలో మహాలక్ష్మి.. పథకం వల్ల బాలికల విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయి.కలెక్టర్
- ఆర్టీసీ బస్సులలో దివ్యాంగుల రిజర్వ్ సీట్లపై ఆర్టీసీ డిఎం తో చర్చించిన కలెక్టర్




మిగతా 4లో


## నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలి

## : జిల్లా కలెక్టర్ మను చౌదరి






మిగతా 5లో


## విద్యా వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట

## : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- ఆందోల్ లో 150 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాలల నిర్మాణానికి శంకుస్థాపన.
- విద్యార్థుల మధ్య మంత్రి జన్మదిన వేడుకలు.
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి దామోదర్ దంపతులు.


మిగతా 4లో




# సైబర్ నేరాలు,రక్షణ చట్టాలపై

## విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి : చేర్యాల సీఐ ఎల్ శ్రీను



మద్దూర్/మేజర్ న్యూస్ : సైబర్ నేరాలు మహిళల రక్షణ చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చేర్యాల సిఐ ఎల్ శ్రీను అన్నారు. గురువారం మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో హుస్నాబాద్ షి టీం బృందం మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఇవి టీజింగ్, బాల్యవివాహాలు, పొక్సో చట్టాలు నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ స్వప్న, ప్రొబిషనరీ ఎస్సై సౌజన్య హుస్నాబాద్ షీ టీం బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, ఏఎస్ఐ నర్ర విజయకుమార్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలకలమ్మ చెరువులో యధావిధిగా చికెన్ సెంటర్ల వ్యర్థాలు

### - మత్స్య సంపదకు ముప్పు - పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిన చికెన్ సెంటర్‌ల యజమానుల మారని వైనం



కుకునూరుపల్లి, మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని కలకలమ్మ చెరువులోచికెన్ సెంటర్ వ్యర్థాలు విచ్చలవిడిగా పారబోస్తున్నారు. గతంలో తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి గ్రామపంచాయతీ అధికారులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిన యధావిధిగా కొనసాగుతున్న చెరువులో వ్యర్థాలు, పోయడం పట్ల గ్రామ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మత్స్య సంపదకు ముప్పు వాటిల్లుతుందని కుకునూరు పల్లి మృత్యకారుల సంఘం అధ్యక్షుడు దొంతి సత్తయ్య అన్నారు. వేల రూపాయలు ఖర్చు చేసి చాప పిల్లను చెరువులో పంపిణీ చేస్తే.వ్యర్థాలతో చెరువు కలుషితం అవుతుందన్నారు. కలుషితమైన నీటిలో చాపలకు వైరస్ షో కి చాపలు చనిపోవడం పట్ల తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈపారబోతాలను అరికట్టాలని ఇకనైనా అధికారులు స్పందించి వ్యర్థాలను చెరువులో పోయకుండా చూడాలని మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు తెలిపారు.

## 15, 18వార్డులలో నాణ్యతలెని డ్రైయినేజీల నిర్మాణాలు :సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలన

దుబ్బాక అర్ సి సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 15.18 వ వార్డులలో నూతన డ్రైనేజీల నిర్మాణం చేస్తున్నారని 15వ వార్డులో డ్రైనేజీ పైన స్లాబు పనులలో కనీసం నాణ్యత, ప్రమాణాలు లేవని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. అనంతరం సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ 15,18 వార్డులలో నాసిరకం పనులు చేస్తున్నారని విమర్శించారు. 15వ వార్డులో డ్రైనేజీ పై స్లాబు వేసి నెల రోజులు కూడ పూర్తికాకముందే సిమెంట్ పూర్తిగా తొలగిపోయి సంపూర్ణంగా సంకర తేలిన పరిస్థితి ఉందని ఇది పూర్తిగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తున్నారని లక్షల రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. డ్రైనేజీ సైడ్ వాల్లలో కూడా ఇసుకకు బదులు డస్ట్ పొడి వేసి నిర్మాణాలు చేపడుతున్నారని మండిపడ్డారు. ఈ నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ల పైన మున్సిపల్ అధికారులు చైర్మన్ లు కనీస పరిశీలన కూడా చేయకుండా కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని విమర్శించారు. నాణ్యత ప్రమాణాలు లేనటువంటి పనులను అధికారులు వెంటనే పరిశీలన చేసి కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని పనుల నాణ్యత పైన అధికారులకు పాలకవర్గానికి తగినంత దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు.ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయకుండా నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు రాజు మల్లేశం ,లక్ష్మీనరసయ్య, పరుశరాములు ,మహేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు ఆపకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు

### : బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బాలచందర్ గౌడ్

కొండపాక మేజర్ న్యూస్.... రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను ఆపకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పరని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ అన్నారు ప్రజా పాలనలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తే అక్రమంగా మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టు చేయడం చేతకానితనం అని నిరూపణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ప్రజా సంక్షేపంపై దృష్టి పెట్టకుండా పోలీసు వ్యవస్థను అడ్డగా పెట్టుకుని అక్రమారిస్టులకు పాల్పడుతున్నారని మాండిపడ్డారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి నేడు రైతులను మోసం చేయడంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉన్నాడని ఆయన అన్నారు ఎలాంటి ఆధారాలు లేకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక వ్యక్తి హరీష్ రావు పై ఫిర్యాదు చేస్తే కేసులు బనాయిస్తూ



వారి చేతగాని తనానికి నిదర్శమని ఆయన అన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన పని చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పై ఉందని ఆయన అన్నారు కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదగిరి హరీష్ కుమార్ చిన్న రమేష్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ




మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ పోస్టర్ ని సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి పాఠశాల ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ చంద్రబాను పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారికి ఉద్యోగ పదోన్నతి కోరేవారికి గృహినీలకు చదువుకోడానికి ఒక మంచి అవకాశం అని అన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులో చదువుకోవాలని కోరారు. ఈనెల 11వ తేదీ లోపు రేబర్తి పాఠశాలకు వచ్చి అడ్మిషన్లు పొందాలని సూచించారు. 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓపెన్ స్కూల్ పదవ తరగతి అర్హులని సూచించారు. పూర్తి వివరాల కోసం 7893597519, 9948 250886 నంబర్లను సంప్ర దించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, సంపత్ కుమార్, చంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కవిత, తిరుమలేష్ నసురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడుగా మిట్టపల్లి మహేష్



చిన్నకోడూరు,మేజర్ న్యూస్ : వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడిగా చిన్న కోడూరు గ్రామానికి చెందిన మిట్టపల్లి మహేష్ ను నియమిస్తూ గురువారం నియామక పత్రాన్ని అందజేసినట్లు వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆంకర్ మధు మాట్లాడుతూ... కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ...నా పైన నమ్మకంతో మండల అధ్యక్షుడి పదవి ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.తనకు మండల పదవి రావడానికి కృషి చేసి..నియామక పత్రం అందించిన జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవాలు




కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండలం దుద్దెడ రెండవ అంగన్ వాడీ కేంద్రంలో గురువారం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ఆటపాట తోపాటు పౌష్టికాహారం అందిస్తున్నట్టు అంగన్ వాడీ టీచర్లు వివరించారు.ప్రతి ఒక్క తల్లులు అంగన్ వాడీ సెంటర్ ద్వారా వచ్చే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఆర్. కనకలక్ష్మి,జి.శోభ,బి.బాల్ లక్ష్మి, పంజా కుమార్, కొమ్ము నర్సింలు, కూరటి లక్ష్మి, కరుణ, లావణ్య, తల్లి తండ్రులు పాల్గున్నారు.

# దర్జాగా రోడ్డు కబ్జా ఆపై అక్రమ కట్టడం

## పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం

జిన్నారం మేజర్ న్యూస్:పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమ యజమాన్యం దర్జాగా అధికారుల అండదండలతో రోడ్డును కబ్జా చేయడమే కాకుండా అక్రమ నిర్మాణం చేసిందని సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పులగూర్ల లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం బొల్లారంలో ఆయన మాట్లాడుతూ... పారిశ్రామిక వాడలోని ఎన్రిచ్ ఏరియాలోని సర్వేనెంబర్ 81, 84 లలో ఎమ్మెస్ ఈబిజ్ పోర్టల్ లిమిటెడ్ పరిశ్రమ యజమాన్యం వారి స్థలం పక్కనే డెడ్ ఎండ్ రోడ్డును కబ్జా చేసి గుట్టు చప్పుడు కాకుండా అక్రమ నిర్మాణాలు చేశారు.గత



మూడు సంవత్సరాలుగా పరిశ్రమ యాజమాన్యం మున్సిపాలిటీకి హౌస్ నెంబర్ 15-1/3 పేరిట ఆస్తి పన్ను చెల్లిస్తూ వస్తోందని చెప్పారు. రోడ్డు కబ్జాకు సంబంధించిన సాటిలైట్ చిత్రం కూడా ఉందన్నారు. పరిశ్రమ



జిల్లా ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు పులగుర్ల లక్ష్మారెడ్డి



యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాకు గురవుతున్న పారిశ్రామిక స్థలాలను కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్, అధికారులపై ఉందన్నారు. కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన పరిశ్రమ నిర్వాకంపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు పి.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.

# నల్తూరు గ్రామంలో పర్యటించిన జిల్లా మైనింగ్ అధికారులు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం నల్తూరు గ్రామంలోని సర్వేనెంబర్ 160లో కంకర క్రషర్ల ఏర్పాటు అనుమతులను రద్దు చేయాలని గ్రామస్తులు ఇటీవల జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించిన సంగతి విధితమే.ఈ మేరకు గురువారం జిల్లా మైనింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసులతో కలిసి సర్వే నంబర్ 160 లో పర్యటించారు. స్థానికంగా జరుగుతున్న పనులను వెంటనే ఆపివేయాలని అధికారులను గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. మైనింగ్, రెవెన్యూ శాఖల జాయింట్ సర్వే లో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని జిల్లా మైనింగ్ శాఖ అధికారులు క్రషర్ యజమాన్యాలకు ఆదేశించారు. దీంతో పనులు నిర్వహిస్తున్న చోటు నుంచి హిటాచీలు తొలగించారు.కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి, ఎస్సై నాగలక్ష్మి, ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, మాజీ సర్పంచ్ జనార్దన్, నల్తూరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాలు,హాస్టల్లో విద్యార్థులకు అరకొర వసతులు

### బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కమలాకర్, పర్వతాలు

మద్దూర్/మేజర్ న్యూస్: గురుకులాలు హాస్టల్లో అరకొర వసతుల మధ్య నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్నారని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగిటి కమలాకర్, జింకల పర్వతాలు యాదవ్ అన్నారు. గురువారం బి ఆర్ ఎస్ వి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల మోడల్ స్కూల్ ను బి ఆర్ ఎస్ వి బృందం సందర్శించారు. కస్తూర్బా పాఠశాలను సందర్శించడానికి వెళ్లిన క్రమంలో పాఠశాలల్లోకి ప్రవేశం లేదని ఎస్ ఓ స్వప్న బిఆర్ఎస్వి నాయకులకు అడ్డుపడగా వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొద్దిసేపటి తర్వాత ఇరువురికి మాత్రమే పాఠశాలల్లోకి అనుమతినిచ్చారు. ఈ సందర్భంగా కమలాకర్ పర్వతాలు విలేకరులతో మాట్లాడుతూ కస్తూర్బా మోడల్ స్కూల్లో పరిస్థితులు అధ్వాన్నంగా తయారైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కస్తూర్బా హాస్టల్ లో గత కొన్నాళ్లుగా మురుగునీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు అనారోగ్యం పాడిన పడుతున్నట్లు తెలిపారు. చలికాలంలో విద్యార్థులకు సరైన దుప్పట్లు స్నానానికి వేడి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. పాఠశాల



పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం అధ్వానంగా వండుతున్నారని విద్యార్థులకు నీలచారు అధ్యాపకులకు మాత్రం విడిగా నాణ్యమైన భోజనాన్ని వండుతున్నట్లు మండిపడ్డారు. తమ సందర్శనలో వచ్చిన సమస్యలను ప్రభుత్వంతోపాటు బిఆర్ఎస్ అధిష్టానానికి నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు ఏర్పుల రమేష్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు గూడా రవీందర్ రెడ్డి, గౌరీష, నాయకులు రమేష్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హార్దిక శుభాకాంక్షలు తెలిపిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ రఫీ

తొగుట ,మేజర్ న్యూస్ : గత కొన్ని రోజుల క్రితం జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో పోటీ చేసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఘన విజయం సాధించిన పొన్నాల రాజశేఖర్ రెడ్డి కి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ రఫీ గురువారం రోజున ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువకులను రాజకీయంగా ప్రోత్సహిస్తూ మరెన్నో పదవులు అందుకోవాలని అన్నారు.



### బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండల్ ధన్వార్ గ్రామంలో గురువారం నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హారతి తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సలీం మాజీ సర్పంచులు రాజు పటేల్ రాజు రాజు పటేల్ నాయకులు సిద్దు కిషన్ రావు గులాం అనిల్ పటేల్ వెంకట్ రావు పటేల్ కిషోర్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఉపసర్పంచ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం బల్కంచెల్క తాండ తాజా మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్ మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగహానికి వెళ్లి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి మాజీ సర్పంచ్ సంగయ్య నాయకులు రూప్సింగ్ శంకర్ రాములు వసంత్ దేవి సింగ్ వారి కుటుంబ సభ్యులు తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఏడాది గడవకముందే ₹ 80 కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్



కొండపాక మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలతో గద్దెనికి ఏడాది గడవకముందే 80 కోట్ల రూపాయలు అప్పు చేసిన ఘనత కాంగ్రెస్ కి దక్కుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీల సత్యం అన్నారు గురువారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలకు నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు అవగాహన కల్పించారు బి ఆర్ ఎస్ చేసిన మోసాలను తట్టుకోలేని ప్రజలు కోల్పోక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం అంతకంటే భారీ మోసానికి పాల్పడుతున్నట్లు ఆయన మండిపడ్డారు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇచ్చిన హామీలను నెరవేర్చి పేద ప్రజలకు అండగా నిలిచే వరకు బిజెపి రైతులకు అండగా ఉండి పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు బి ఆర్ఎస్ చేసిన మోసాల బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో వెళుతుందని పేద ప్రజలకు చేసింది ఏమి లేదని వారు ఆవేదన వ్యక్తం ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నీలవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉంది : కలెక్టర్

**● మహాలక్ష్మి పథకం మహిళల పాలిట వరం మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ ● రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల మదినిలిచూర గోన్న పథకం కలెక్టర్ ● జిల్లాలో మహాలక్ష్మి. పథకం వల్ల బాలికల విద్యా ప్రమాణాలు మె-రుగుపడ్డాయి.కలెక్టర్ ● ఆర్టీసీ బస్సులలో దివ్యాంగుల రిజర్వ్ సీట్లపై ఆర్టీసీ డిఎం తో చర్చించిన కలెక్టర్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా మెదక్ కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ మహాలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్టీసీ డిఎం సురేఖ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ టిఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలురాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఆర్టీసీ మహాలక్ష్మి పథకం మహిళల మదిని చూరగొన్న పథకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం మెదక్ పట్టణంలో.ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల వేడుకలను డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఐదో రోజులో భాగంగా టిఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం అమలుపై కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్టీసీ డిఎం సురేఖ, వార్డ్ కౌన్సిలర్, సంబంధిత ఆర్టీసీ యూనియన్ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు. మహాలక్ష్మి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ పల్లె వెలుగు ఎక్స్ ప్రెస్ బస్సులలో, మహిళలు ఆధార్ కార్డు ద్వారా జీరో టికెట్ కొనుగోలు చేసి 01 కోటి 60 లక్షలు మంది ఉచిత ప్రయాణం చేసి 53 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి సంవత్సర కాలంలో 3, వేల 856 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది అన్నారు. ఆర్టీసీకి భారం అయినప్పటికీ మహిళలను గమ్యస్థానాలు చేర్చడంలో ఆర్టీసీ సిబ్బంది సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆర్టీసీ పల్లె వెలుగులు, ఎక్సప్రెస్ లలోనే ఉచిత ప్రయాణం కాకుండా టికెట్ కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత ఉన్నవారు , ఉద్యోగులు, డీలక్స్ బస్సులలో ప్రయాణించి ఆర్టీసీ సంస్థ మనుగడకు చేదోడినివ్వాలని చెప్పారు. ఫుట్ బోర్డు ప్రయాణం అత్యంత ప్రమాదకరమని ప్రయాణికులు దీని బాధ్యతగా తీసుకొని గమనించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయాణికులను ఫుట్ బోర్డులో ప్రయాణం చేయకుండా ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ బాధ్యతగా మెలిగి ప్రయాణికులతో మమేకమై పటిష్ట చర్యలు చేపట్టాలని వివరించారు. దివ్యాంగులకు రిజర్వ్ చేసిన సీట్లను వారికే కేటాయించే విధంగా చూడాలన్నారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశించిన విధంగా మహిళా శక్తి ద్వారా రుణాలు మంజూరు చేసి వారితో ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయించి అదే బస్సులను ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన తీసుకునే విధంగా చర్యలు చేపట్టి ఇది జిల్లాలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడతామన్నారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళల పాలిట వరమని ఎంతోమంది మహిళలు, చిరు వ్యాపారాలతో జీవనోపాధి కొనసాగిస్తున్నారని, బాలికలు విద్యాభ్యాసం నిమిత్తం నిత్యం బస్సులలో ప్రయాణించి లబ్ధి



పొందుతున్నారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల అమలు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయని ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని చెప్పారు.ఆర్టీసీ డిఎం సురేఖ మాట్లాడుతూ జిల్లాలో టీఎస్ ఆర్టీసీ సేవలు మహాలక్ష్మి పథకం అమలు తీరు వివరిస్తూ ఆర్టీసీ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు లేని విధంగా గ్రౌండ్ హెల్త్ పాలసీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించి వారి ఆరోగ్య పరిస్థితిని చక్కదిద్దల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఉద్యోగ విధి నిర్వహణలో ఆర్టీసీ ఉద్యోగులు నిర్వహణలో ఎంత కష్టమైనాప్పటికీ క్రమశిక్షణకు మారుపేరుగా పనిచేస్తున్నారని కొనియాడారు.త్వరలో మెదక్ జిల్లాకు పర్యావరణ రహిత ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయని శుభ పరిణామంగా పేర్కొన్నారు. అనంతరం డీలక్స్ బస్సులలో ప్రయాణించి లక్కీ డిప్ లో గెలుపొందిన మహిళా ప్రయాణికులకు ఉచిత బహుమతులతో సన్మానించారు.వుడ్ బోర్డ్ ప్రయాణాలు ప్రమాదకరమని ఆర్టీసీ ముద్రించిన కరపత్రాలను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి యూనియన్ సభ్యులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దా ఎా ా ద్ ం్ రాజనర్సింహ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వవిాంచారు. ప టాన్చెర్ు వు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి మంత్రిని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు.అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సంపూర్ణ ఆరోగ్యం తో ప్రజాసేవ చేయాలని భగవంతుని ఆకాంక్షించారు. మంత్రిని శుభాకాంక్షలు తెలిపిన వారిలో బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రయ్య, నర్సింహారాజు, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటయ్య, రవీందర్ రెడ్డి, యువజన నాయకులు బషీర్, ఉమ్మడి జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఫార్మేషన్ రోడ్డును శంకుస్థాపన ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో గురువారం నగరేశ్వర్ మందిర్ గల్లి నందు కరస్ గుత్తి రోడ్ నుండి కంగ్టి రోడ్డును కలిపి ఫార్మేషన్(బైపాస్) రోడ్డుకు శంకుస్థాపన మరియు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని అన్నారు మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని అన్ని కాలనిలో రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మిస్తాం అని అన్నారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి పలు కాలనీలలో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు తదనంతరం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని పంచగా కమాన్ వద్ద ఉన్న నీటి ట్యాంకును పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ కౌన్సిలర్లు వివేకానంద ,సద్దాం, హన్మ%శీ%డ్లు,రాజేష్ చౌహాన్,రామకృష్ణ,మాజిద్,నర్సింలు,ఖేడ్ మండల అధ్యక్షులు తహేర్,రమేష్ చౌహాన్,వినోద్ పాటిల్ మాజీ ఎంపిటిసిలు పండరి రెడ్డి,దత్తు గౌడ్,ముంతాజ్ సెట్,కట్టాకింది సంజీవ రెడ్డి, శారుఖాన్,యాదుల్,మారుతి రావు,సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యా వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట

## : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

**● ఆందోల్ లో 150 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాలల నిర్మాణానికి శంకుస్థాపన. ● విద్యార్థుల మధ్య మంత్రి జన్మదిన వేడుకలు. ● విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి దామోదర్ దంపతులు.**



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి..... అందోల్ నియోజకవర్గం విద్యా వైద్య రంగాలలో అభివృద్ధి చెందడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం అందోల్ లో నూతనంగా మంజూరైన నర్సింగ్ కళాశాల, 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు మంత్రి దామోదర్ శంకుస్థాపన చేశారు. అనంతరం కస్తూరిబా పాఠశాల విద్యార్థులు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. విద్యతోపాటు ప్రతి విద్యార్థి సంస్కారం,అలవర్చుకోవాలన్నారు,ధర్మం తప్పకుండా ఉండాలన్నారు. మన ధర్మమే మనల్ని కాపాడుతుంది అన్నారు. విద్యతోపాటు వినయ విధేయతలు కలిగి ఉండాలి విద్యార్థులకు సూచించారు. సంస్కారవంతం అయిన విద్య వల్ల విద్యార్థులు ఉత్తమ పౌరులుగా మారుతారన్నారు. సమాజం పట్ల సేవాభావంతో ఉండాలన్నారు. నిర్దిష్ట లక్ష్యాన్ని విద్యార్థులు ఎంపిక చేసుకొని ఆ లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. అందోల్ నియోజకవర్గాన్ని విద్య వైద్య పరంగా అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలలో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయడం, అందోల్ లో నర్సింగ్ కళాశాల 150 పడకల ఆసుపత్రి ఏర్పాటు లాంటి అభివృద్ధి కార్యక్రమాలతో ఈ ప్రాంతం విద్యా వైద్య పరంగా ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఇక్కడ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు మెరుగయ్యాయని మంత్రి తెలిపారు.అనంతరం



విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకొని మంత్రి దంపతులు విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమం లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మానయ్య, ఆర్డీవో పాండు, డీఎస్పీ సత్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, తాసిల్దార్ విష్ణు సాగర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, డిటి మధుకర్ రెడ్డి , కళాశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారత,ఆర్థిక స్వలంబన పెంపొందించాలి : మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి .....జిల్లాలో ఇందిరా క్రాంతి, మహిళా శక్తి పథకం కింద నిర్వహించిన అనేక కార్యక్రమాలద్వారా మహిళా లను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్య మని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలు -2024 ,ఇందిరా క్రాంతి పథకం , మహిళా శక్తి లో భాగంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా క్యాంటీన్ను మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కలిసి ప్రారంభించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహ గారి పుట్టినరోజు సందర్భంగా మంత్రికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ మహిళా శక్తి పథకం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలకూ, సమాజ ఆర్థిక ప్రగతికీ ప్రధానమైనదని మంత్రి పేర్కొన్నారు. ఇందిరా క్రాంతి పథకం, మహిళల ఆర్థిక స్వాలాంబనాన్ని పెంచి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడమే ప్రధాన ఉద్దేశ్యం అని,మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు మాత్రమే ఈ క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించబడిందన్నారు. మహిళలు సాధికారత,ఆర్థిక స్వలంబన పెంపొందించాలని అన్నారు.ఈ క్యాంటీన్ మహిళా సంఘాలకు ఆర్థికంగా బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంకా ఈ మహిళ క్యాంటీన్లు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయాలనీ సూచించారు. సమాజంలో మహిళా శక్తిని ప్రోత్సహించే దిశగా ఈ తరహా కార్యక్రమాలు విజయవంతం కావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, తద్వారా కుటుంబాల స్థితి మెరుగవుతాయని మంత్రి అన్నారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే మహిళలుతమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోగలుగుతారని మంత్రి అన్నారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ కలెక్టరేట్ క్యాంటీన్ ప్రారంభించడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని,



క్యాం టీన్ వంటి ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు.వివిధ రంగాల్లో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని మరింత ముందుకు రావాలని కలెక్టర్ అన్నారు.అనంతరం మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు మొత్తం రూ. 650.20 కోట్ల విలువైన బ్యాంకు లింకేజ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి జ్యోతి, సంబంధిత శాఖలఅధికారులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలి జిల్లా కలెక్టర్ మను చౌదరి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్య అభివృద్ధి పెంపొందించుకుని ఉద్యోగం పో%శీ%దాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం కోరకు ముఖాముఖి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కృషి ఫలితంగా హుస్నాబాద్ పట్టణంలోని యువతకు ఐటి ఉద్యోగాలు అందించాలని ఉద్దేశంతో హైదరాబాద్ టీ హబ్ లోగల సైన్ హబ్ వారు హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను అందించి వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సైన్ హబ్ శిక్షకులు వంశీ, ధీరజ్ 6 నెలల పాటు 150 మంది విద్యార్థులకు ఈ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా వివిధ విభాగాల్లో శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పింస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ లో కమ్యూనికేషన్, టెక్నికల్, ప్రాబ్లం సాల్వ్ స్కిల్స్ లను అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు ఐటి ఉద్యోగాలు కల్పించేందుకు టీ హబ్ బృందంలో గల చాలా కంపెనీలను అన్వేషణ చేసి ఈ సైన్ హబ్ వారిని ఎంపిక చేశామన్నారు. ఈ శిక్షణ జిల్లాలో హుస్నాబాద్ పట్టణంలో డిగ్రీ కళాశాలలో 100 మంది విద్యార్థులకు, పాలిటెక్నిక్ కళాశాల లో 50 మంది విద్యార్థులకు ఈ శిక్షణను అందించి ఉద్యోగాలు కల్పించేందుకు ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామనీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే ఈ సైన్ హబ్ వారితో జిల్లా మొత్తం ఈ కార్యక్రమాలు జరపడానికి నిశ్చయించుకున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా, ప్రభుత్వం ఒక విద్యార్థికి 50 వేల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సంపాదించాలని తెలిపారు. ఈ శిక్షణ ఆఫ్ లైన్ మరియు ఆన్లైన్ మెథడ్ లో అందిస్తారన్నారు.ఆరు నెలలు శ్రద్ధతో నేర్చుకుంటే ఉద్యోగం సాధించ వచ్చునని అన్నారు.నైపుణ్యం సంపాదించాలంటే గట్టి పట్టుదల కావాలన్నారు. సబ్జెక్టు నాలెడ్జ్ కావాలన్నారు. తరగతి గదిలో డౌట్స్ ఎక్కువగా అడగాలి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలనీ సూచించారు. నైపుణ్యం నేర్చుకుంటే అందించే ఉద్యోగమే కాదు భవిష్యత్తులో సైతం ఉపయోగపడుతుందన్నారు. వందకు వందశాతం




ప్రతి ఒక్కరు ఉద్యోగం సాధించాలన్నారు. ఐటి ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు కొనసాగించవచ్చునన్నారు. ఏకాగ్రత అత్యంత ముఖ్యమైనదనీ,రెగ్యులర్ గా తరగతి గదులకు హాజరు కావాలన్నారు.ప్రతి విద్యార్థి సెమినార్లు, ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొనీ వచ్చిన లాంగ్వేజ్లలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాన్ని సంపాదించుకోవాలన్నారు.ఈ నైపుణ అభివృద్ధి కార్యక్రమంన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుంటే తర్వాత వచ్చే బ్యాచ్ వారికి కూడా ఎంతో ప్రోత్సాహం గా ఉంటుందన్నారు.100% ఐటి రంగంలో జాబ్స్ ఎంపికవ్వాలని అందరికీ ఆల్ ద బెస్ట్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో గల మౌలిక వసతుల గురించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రాధాన్యత ప్రకారం ఒక్కొక్కటిగా అన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామ్మూర్తి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బిక్షపతి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు



పుల్కల్ మేజర్ న్యూస్: ఉమ్మడి మండల పరిధిలోని తాడుదాన్ పల్లి చౌరస్తా వద్ద పుల్కల్ మండలం కాంగ్రెస్ నాయకులు భారీ కటౌట్ల తో పండుగ వాతావరణంలో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ చేపించి జన్మదిన వేడుకలు జరిపారు గ్రామ గ్రామాల్లో నుండి వచ్చిన కార్యకర్తలు పూలమాలతో తమ నాయకునికి జన్మదిన వేడుకలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారెడ్డి, సీనియర్ నాయకులు రామచందర్ రెడ్డి, గోవర్ధన్, లక్ష్మారెడ్డి,అంజయ్య, బోయిని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు ఉదయ్, సి.డి.ఆర్ యువసేన అధ్యక్షుడు విక్రమ్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, మాజీ ఉప సర్పంచ్ మన్నే విట్టల్, గణపతి, పోచారం వెంకట్ రెడ్డి, కమల్ రెడ్డి, మ్యాతరి శ్రీనివాస్, భాస్కర్, దత్తు, తదితర నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం లో తెలంగాణ అక్రమ కేసులకు అడ్డగా మారిపోయింది
### మాజీమంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిల అరెస్టు అప్రజాస్వామికం
### హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి హరీష్ రావును, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రం అక్రమ కేసులకు అడ్డంగా మారిపోయిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆరోపించారు. గురువారం ఒక ప్రకటనలో మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హరీష్ లను అక్రమంగా అరెస్టు చేశారని సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్న ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, ఫోన్ ట్యాపింగ్ పై ఫిర్యాదు చేయడానికి వెళితే, బంజారాహిల్స్ సిఐ దరఖాస్తు తీసుకోకుండా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని రెచ్చగొట్టే విధానంగా మాట్లాడి తెల్లవారుజామున ఎమ్మెల్యే ఇంటిముందు పోలీసులను మోహరించి అక్రమ అరెస్టు చేయాలని చూస్తున్న పోలీస్ అధికారులు, ప్రభుత్వానికి కొమ్ముకాస్తూన్నారని, అధికారం ఎవరికి ఎప్పటికీ శాశ్వతం కాదని ఎప్పుడు ఒక్కటే ప్రభుత్యం ఉండదని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు అక్రమంగా ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకోసమే పనిచేస్తామని, చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేసేదాకా ప్రభుత్వాన్ని నిగ్గదీసి నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.ద

## యోగ టీచర్లకు రాందేవ్ బాబా ఆశీస్సులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సిద్ధిపేటకు చెందిన యోగా టీచర్లకు స్వామి రాందేవ్ బాబా ఆశీస్సులు అందజేశారు. హరిద్వార్ లోని పతంజలి యోగ పీఠంలో టీచర్ల ప్రత్యేక శిక్షణ శిబిరం జరిగింది. సిద్ధిపేట జిల్లా మల్లన్న సాగర్ ప్రాజెక్టు ఏఈ నర్సింలు , యోగశిక్షకులు పల్లె సురేష్ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి రాందేవ్ బాబా ప్రశంసించారు. యోగ ఫలాలను అందరికీ అందించాలని సూచించారు. పతంజలి యోగా పీఠం హరిద్వార్ నందు నవంబర్ 29 నుండి డిసెంబర్ 3 వరకు ముఖ్య యోగ శిక్షక్ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందారు. భారత స్వాభిమానం ట్రస్ట్ సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి రాములు, వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, యోగా గురువుల తోట సతీష్ ,సంధ్య, యోగాసోసియేషన్ గౌరవాధ్యక్షులు అంజయ్య, చీఫ్ పాట్రన్ చిప్ప ప్రభాకర్, ఉపాధ్యక్షులు రాజమల్లయ్య, లింగమూర్తి ,బసవరాజ్ కుమార్ ,గంగాపురం శీను తదితరులు అభినందించారు.

# రైతు వేదిక అద్దాలు ధ్వంసం చేసి గన్ని బ్యాగుల చోరీ

మద్దూరు/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : రైతు వేదిక అద్దాలు ధ్వంసం చేసి గన్ని బ్యాగుల చోరీకి పాల్పడిన సంఘటన దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి స్థానిక రైతు వేదికలో ధాన్యం కొనుగోలు కోసం తీసుకువచ్చిన గన్ని బ్యాగులను భద్రపరిచి రైతు వేదికకు తాళం వేసి వెళ్లినట్లు తెలిపారు. తిరిగి గురువారం ఉదయం రైతు వేదిక వద్దకు వచ్చి చూసేసరికి కిటికీల అద్దాలు ధ్వంసమై కనిపించినట్లు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు అద్దాలు ధ్వంసం చేసి 20 నుండి 40 గన్ని బ్యాగులను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ ఘటనపై సెంటర్ నిర్వాహకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.



# రసాయన ఎరువుల వినియోగంతో విషపూరీతంగా మారుతన్న భూమి

## : మండల వ్యవసాయ అధికారి గోవిందా రాజు



కుకునూర్ పల్లి,మేజర్ న్యూస్: రసాయన ఎరువుల వినియోగం వల్ల గత 60 సంవత్సరాలుగా నేల తన సహజ స్వభావాన్ని కోల్పోతున్నాం.వ్యవసాయ అధికారి గోవిందా రాజు అన్నారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా కుకునూర్ పల్లి మండల కేద్రంలో రైతులకు అవగాహన సదస్సు బుధవారం రైతు వేదికలోనిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం డిసెంబర్ 5 తేదీ ప్రపంచ నేల దినోత్సవం జరుగుతుందని నేడు పెరుగుతున్న రసాయన ఎరువుల వినియోగంతో విషపూరీతంగా మారుతన్న భూమి నీరు భూగర్భ జలాలు కలుషితం ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో నాణ్యమైన ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకుని నేలయొక్క సహజ లక్షణాలను కాపాడటానికి తగిన కృషి చేయాలి. నేలయొక్క స్వభావాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గురించి తెలియజేశారు.రసాయన ఎరువుల వినియోగం వల్ల గత 60 సంవత్సరాలుగా నేల తన సహజ స్వభావాన్ని కోల్పోతూ క్రమంగా తన సత్తువను జీవాన్ని కోల్పోతూ వస్తుంది. దీనివల్ల జీవ వైవిధ్యం దెబ్బతిన్నడంతో పాటు భూములు నిస్సరంగా మారుతుంది. కాబట్టి రైతులు ప్రతిమూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్ష చేయించుకుని అవసరమైన మోతాదులోనే రసాయన ఎరువులు వినియోగించాలని అలాగే పచ్చిరొట్ట పైర్లు,పంట మార్పిడి, చెరువు మట్టి సేంద్రియ ఎరువులు వాడి భూమిలో కర్బనం ఎక్కువ ఉండేటట్లు చూసుకున్నట్లయితే వేసిన ఎరువులు సమర్థవంతంగా మొక్కలు గ్రహించి దిగుబడులు పెరుగుతాయన్నారు.భూసార పరీక్షలకు మట్టిని ఏ విధంగా సేకరించాలో రైతులకు నేర్పించారు.ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్ర వ్యవసాయా అదికారి అనిల్ కుమార్,ఏఈఓ శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందునే తప్పుడు కేసులు

## -బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు బిగుల్ల మోహన్



బెజంకి,సూర్యన్యూస్: కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందువల్లే మాజీ మంత్రి హరీశ్ రావుపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు బిగుల్ల మోహన్ మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మోహన్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నేతల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యమస్ఫూర్తి కలిగిన మాజీ మంత్రి హరీశ్ రావు కేసులకు భయపడే నాయకుడు కాదని తప్పుడు ఆరోపణలతో కేసులు పెట్టి జైల్లో పెట్టాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన శాస్తి జరగక తప్పదని బిగుల్ల మోహన్ హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టడం మాని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని మోహన్ హితవు పలికారు.బీఆర్ఎస్ నాయకులు రావుల రాజు, కొరివి తిరుపతి,బొర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజలకు జరిగింది ఏమి లేదు

## అక్రమ అరెస్టులే నిదర్శనమని బి ఆర్ ఎస్ నాయకుల ఆరోపణ



దుబ్బాక అర్ సి. సూర్య మేజర్ న్యూస్:అక్రమ అరెస్టులు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని అక్రమ అరెస్టులే దీనికి నిదర్శమని దుబ్బాక బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఏడాది పాలన నిండిన సందర్భంగా చేసుకుంటున్న రేవంత్ రెడ్డి జరుపుకుంటున్న ప్రజా పాలన విజయోత్సవాలు కోడిగుడ్డుపై వెంట్రుక పీకిన చందగా ఉందని రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి మెదక్ జిల్లా టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు రెడ్డి అన్నారు. ప్రజా పాలన పేరు మీద విజయోత్సవాలు జరుపుకోవడం ప్రజల సొమ్ముతో ఉత్సవాలు జరిపి ప్రజల నడ్డి విరిచేందుకే అని వారు ఆరోపించారు. ఎలాంటి సందర్భం లేకుండా మా నాయకులైన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని అరెస్టు చేయడం పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అధికారంలో రాకముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు సక్రమంగా నెరవేర్చలేక ప్రతిపక్షంపై నిప్పులు కక్కడం తప్ప మరేమీ లేదని ప్రజాపాలనపై ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టి పరిపాల సాగించ్చవలసిన ప్రభుత్వము కక్ష చర్యలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు ప్రజలకు ఇచ్చిన 420 హామీలను తుంగలో తొక్కి నలుగురు నవ్విన నాకేంటి సిగ్గు అన్న చందాగా ప్రభుత్వం వ్యవరిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కేసులకు భయపడని మేము ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ప్రజల పక్షాన ప్రభుత్వం చేస్తున్న అవినీతి చర్యలపై ఎప్పటికప్పుడు ఎదుర్కొంటామని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్ ఆశ యాదగిరి ఆశ స్వామి పల్లె రామస్వామి గన్నెబూమిరెడ్డి సంజీవరెడ్డి బత్తుల స్వామి లోక లచ్చయ్య కొత్త కిషన్ రెడ్డి ఖలీల్ పర్శ కృష్ణ బండి రాజు ప్రభాకర్ పండు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించిన

## - ఫ్యాక్స్ ఛైర్మన్ పేర్యాల దేవేందర్ రావు



కోహెడ మేజర్ న్యూస్: సింగిల్ విండో డైరెక్టర్ భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించిన సింగిల్ విండో ఛైర్మన్ పేర్యాల దేవేందర్ రావు.గత కొన్ని రోజులుగా క్యాన్సర్ తో బాధపడుతు గురువారం రోజున ఉదయం తుది శ్వాస విడిచిన కోహెడ సింగిల్ విండో డైరెక్టర్ భానోతు బాలు వారి కుటుంబానికి మనోధైర్యన్ని చెప్పి వారి భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించిన సింగిల్ విండో ఛైర్మన్ పేర్యాల దేవేందర్ రావు వారితో



పాటు సహకార సంఘం పాలకవర్గ సభ్యులు మ్యాకాల సురేందర్ రెడ్డి, గుండ తిరుపతి బద్దం కొండాల్ రెడ్డి, బొమ్మల కొండారెడ్డి,సీఈవో ముంజ మల్లికార్జున్ మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి మంత్రిని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవ చేయాలని భగవంతుని ఆకాంక్షించారు. మంత్రిని శుభాకాంక్షలు తెలిపిన వారిలో బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు వి. చంద్రారెడ్డి,చంద్రయ్య, నర్సింహారాజు, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటయ్య, రవీందర్ రెడ్డి,బొల్లారం మున్సిపల్ యువజన నాయకులు బషీర్, ఉమ్మడి జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట ,మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య కుటుంబ సంక్షేమ , శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన సందర్భంగా సంగారెడ్డి లోని స్వగృహంలో గురువారం రోజున దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గందారి లత నరేందర్ రెడ్డి. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకయ్య.రాయపోల్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్.దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు.నాయకులు మహిపాల్ రెడ్డి.సోలిపేట ప్రసాద్ రెడ్డి.విజయపాల్ రెడ్డి మద్దెల స్వామి.బండారి లాల్ తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి..పంచామి గణేష్ పడల మల్లేశం రమేష్.రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా విజయోత్సవాలు

**- ఉచితంగా ప్రయాణించేవారి సంఖ్య పెరిగింది - అదనంగా బస్సు ట్రిప్పులు - ప్రయాణీకుల సౌకర్యార్థం ఎక్స్ ప్రెస్సులు - వివాహాది శుభకార్యాలకు అద్దె బస్సులు - బస్ స్టేషన్లలో మెరుగైన సౌకర్యాలు - గమ్యం యాప్ ను ప్రవేశ పెట్టడం- కాలుష్య రహిత రవాణా కోసం ఎలక్ట్రికల్ బస్సులు**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మెదక్ రీజియన్ సిద్ధిపేట పక్షాన గురువారం రోజున మేనేజర్ సుఖేందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9,2023 నుండి డిసెంబర్ 9, 2024 వరకు టి జి ఎస్ ఆర్ టి సి ప్రగతి నీ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 09.12.2023 న ఆరు గ్యారంటీ లలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్ ప్రయాణం పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసి 3856.40 కోట్ల రూపాయలను ఆదా చేసుకోవడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లా నవంబర్,24 వరకు మొత్తం 3.65 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసి 132.66 కోట్ల రూపాయలను ఆదా చేసుకోవడం జరిగిందన్నారు.మహాలక్ష్మి ప్రయాణం ద్వారా రోజుకు మన సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా బస్సులలో ప్రయాణించే ప్రయాణీకుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగి 1.60 లక్షలకు చేరిందన్నారు.గతంలో ఈ సంఖ్య కేవలం ఒక లక్ష లోపే ఉండేదనీ అన్నారు. ఈ సంవత్సర కాలంలో పెరిగిన ప్రయాణీకుల సంఖ్యా దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా 1389 కొత్త బస్సులు కొనడం జరిగిందన్నారు.అందులో మహాలక్ష్మి పథకం కొరకు 822 కేటాయించడంతో పాటు సిద్ధిపేట డిపో కు (9),దుబ్బాక (7), హుస్నాబాద్ (7), గజ్వేల్ ప్రేజ్ఞాపూర్(13 ) కొత్త బస్సులు తీసుకోవడం జరిగిందని అన్నారు.ఈ సంవత్సర కాలంలో సిద్ధిపేట డిపో నుండి కేవలం విద్యార్థుల కోసం అదనంగా 4 బడి బస్సులు పెంచడంతో పాటు మొత్తం బస్సుల సంఖ్య 13 కు పెంచడం జరిగిందన్నారు.ఈ సంవత్సర కాలంలో సిద్ధిపేట డిపో నుండి అదనంగా పెంచబడిన బస్సులు నంగునుర్,ఐనాపూర్-గురువన్న పేట,మగ్దుంపూర్,ఇర్కోడ్ రూట్లలో అదనంగా మొత్తం 10 ట్రిప్పులు ,3-బస్సులు, మెదక్,కామారెడ్డి రూట్లలో ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్స్ ప్రెస్ బస్సులు నడిపించబడుతున్నాయని అన్నారు.వివాహాది శుభ కార్యాలకు మరియు విహార యాత్ర లకు అద్దెకు ఇచ్చే బస్సుల చార్జీలను గణనీయంగా తగ్గించడం జరిగిందన్నారు.బస్సు స్టేషన్ లలో ప్రయాణీకుల సౌకర్యార్థం మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం తో పాటు,ప్రయాణీకుల విలువైన సమయాన్ని ఆదా చేయడం కొరకు "గమ్యం"యాప్ ను ప్రవేశ పెట్టి ప్రయాణీకుల వెయిటింగ్ సమయాన్ని తగ్గేలా చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కాలుష్య రహిత రవాణా కొరకు 2500 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ మహాలక్ష్మి పథకం ఫలితంగా గతంలో నష్టాలలో ఉన్న టి జీ ఎస్ ఆర్ టి సి సంస్థ నష్టాలను పూర్తిగా అధిగమించి లాభాల లోకి రావడం జరిగిందన్నారు. సిద్ధిపేట జిల్లా లోని డిపో లు కూడా లాభాల లోకి రావడం జరిగిందన్నారు.2024-25 ఎఫ్ వై ఏప్రిల్ 24 %-% అక్టోబర్ 24 ,పీ ఎల్ సిడిపేట 11 కోట్లు, గజ్వేల్- ప్రజ్ఞాపూర్ 9 కోట్లు,దుబ్బాక 3.75 కోట్లు ,హుస్నాబాద్ 16 లక్షలు లాభాలు రావడం జరిగిందన్నారు. ఉద్యోగులు కష్టపడి డిపోలను లాభాల బాటలో పయనింప చేసినందుకు మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ అభినందనలు తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎస్.మహేశ్వరి, అసిస్టెంట్ ఇంజనీరు రంజిత్ కుమార్, దుబాక ఇంచార్జ్ కనకలక్ష్మి, సూపర్వైజర్లు ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన చెప్పట్టిన మున్సిపల్ సిబ్బంది

## : కమిషనర్ కె రమేష్ కుమార్, డి పి అర్ ఓ బిజ్జి గారి రవి కుమార్



దుబ్బాక ఆర్ సి. సూర్య మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి డి పి అర్ ఓ బిజ్జారి రవి కుమార్ సూచన మేరకు సాంస్కృతిక సారధి టీం లీడర్ జాగోరే రవి సారథ్యంలోకళాకారులు గురువారం రోజు న దుంపలపల్లి చెల్లాపూర్ దుబ్బాక మండల కేంద్రంలో కళా ప్రదర్శనలు ఇచ్చారు. దుబ్బాకలో ప్రధాన కూడలిలో ఆరు గ్యారంటీ ల పై ప్రజలను ఆట పాట లతో అలరించారు. దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఫ్రీ కరెంటు రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించు కోవలన్నారు ఇందులో పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కళా ప్రదర్శనలో సారధి కళాకారులు కొమ్ము రవీందర్ క్రాంతి కుమార్ కోమ్ము ఎల్లయ్య ముక్కపల్లి భార్గవి యేల్పుల తిరుమలయ్య, పిల్లుట్ల శ్యాంసుందర్ సన్వాల కనకయ్య, పిల్లిట్ల ప్రకాష్, గెంటే హరిప్రసాద్ తండ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్టులా..,?

**- అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన - మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**



తొగుట ,మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు లు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు.. హైదరాబాద్ లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే లు పాడి కౌశిక్ రెడ్డి లను అరెస్ట్ చేయడంపై ఆయన గురువారం రోజున ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తో పాటు శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, గుంతకండ్ల జగదీష్ రెడ్డి,ఎమ్మెల్యే లు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మర్రి జనార్ధర్ రెడ్డి, శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, పల్లె రవికుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవి ప్రసాద్, గోసుల శ్రీనివాస్ తదితరులను అక్రమంగా అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్స్టేషన్కు తరలించడం దారుణమని మండిపడ్డారు. హరీష్ రావు తో సహా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు..ప్రభుత్వ వైపల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండకడుతున్న హరీష్ రావుపై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని,ఎన్ని కేసులు పెట్టినా,అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు.. ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6గ్యారంటీ లు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.. అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

### మంత్రి దామోదర రాజనర్సింహ

# జన్మదినం సందర్బంగా పండ్లు పంపిణీ



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదినం సందర్భంగా గురువారం చిన్నకోడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పర్శరాములు, మండల సెక్రెటరీ కోరిమిరాజు, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి,గుడుమల్ల మల్లేశం, కులం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నేల దినోత్సవం

## - మండల వ్యవసాయ అధికారి సతీష్



కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రం లోని రైతు వేదికలో గురువారం రోజున ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భగా రైతులతో తెలంగాణ లో గల వివిధ నేలల రకాలు , భూసారాన్ని పెంచే సెంద్రియ పద్ధతులు ,నేల కాలుష్య కారకాలు , భూసార పరీక్ష - మట్టిని తీసే విధానం పై అంశాల గురించి.వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుంది అన్నారు.సారవంత మైన కర్బనా పదర్ధాలు కొట్టుక పోకుండా ఉంటుంది.నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చాన్నారు.దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని అన్నారు. ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుందన్నారు. 60 శాతం బోరుబావులు చాలా లోతునుండి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. నేలపై మంచి మార్పు అయినా, చెడ్డ మార్పు అయినా చాలా నెమ్మదిగా వస్తుందన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మన అందరి మీదే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సతీష్,వ్యవసాయ విస్తరణఅధికారి శ్రీధర్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి దామోదర రాజనర్సింహ గారికి జన్మదిన వేడుకలు అందోల్ లోని ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు అందులోనే భాగంగా వివిధ మండలాల గ్రామాల నాయకులు కార్యకర్తలు కలిసి శుభకాంక్షలు తెలియజేశారు మరియు రాయికోడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య తనయుడు యువ నాయకులు శివకుమార్ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని దీవించారు

# హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ ప్రారంభం

## పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల హుస్నాబాద్ విద్యార్థులకు ఒకే సారి వేదికపై ఆరు నెలల కాలం పాటు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించడానికి సైనోహబ్ సంస్థతో పరస్పర అంగీకారం ఒప్పందం మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాలతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి సమక్షంలో కుదుర్చుకున్నారు. సైనోహబ్ సంస్థ ప్రతినిది దీరజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయగిరి బిక్షపతికి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ కు అంగీకార పత్రం అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగంగా ఉంటుందని, విద్యార్థులకు అనేక రకాల అంశాలలో ఆరు నెలల కాలం శిక్షణ ఇవ్వడం వల్ల వెనువెంటనే ఉద్యోగాలు పొందే అవకాశం కలుగుతుందని ఆకాంక్షించారు. విద్యార్థుల సందేహాలకు కలెక్టర్ ఓపికగా సమాధానాలు ఇచ్చారు. హుస్నాబాద్ లోని డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు కావలసిన కంప్యూటర్లు, ఇతర ల్యాబ్ పరికరాలకు నిధులు మంజూరు చేస్తానని చెప్పారు. అధ్యాకుల పోస్టులను భర్తీ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అధ్యక్షత వహించారు. హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి నైపుణ్య శిక్షణ ఎంతో ఉపయోగమని తెలిపారు, సిద్దిపేట జిల్లా ప్లానింగ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పయ్యావుల రామస్వామి మాట్లాడుతూ నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమం వివరాలు తెలిపారు,ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కెరియర్ గైడెన్స్ విభాగము ఇంచార్జి కుమారస్వామి నిర్వహించగా, అధ్యాపకులు విజయ, షబీ ఫాతిమా, సుధా మాధురి, రాజ్యలక్ష్మి, అనిల్ కుమార్, బాలరాజు, చంద్రమౌళి, చుక్కా రమేష్, శ్రీనివాసు, సదానందం పాలిటెక్నిక్ కళాశాల తరపున ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్, మహేష్ కుమార్, మధుసూదన్ రెడ్డి,శ్రీను, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు




## మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం కలెక్టర్

**- మహిళ క్యాంటీన్లు, క్యాటరింగ్, మీసేవ సెంటర్లు ఏర్పాటు - జిల్లాలో 5,600 యూనిట్లు , -మహిళా శక్తి ద్వారా 100 కోట్ల రూపాయల రుణాలతో మెరుగైన ఉపాధి లక్ష్యాలు కలెక్టర్ - నాటు కోళ్ల పెంపకం ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక భరోసా**

**- ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా నార్సింగ్ రైతు వేదికలో - వివిధ మహిళా సంఘాలతో.కలెక్టర్ ముఖాముఖి**





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...గురువారం నార్సింగ్ మండలంలో విస్తృతంగా పర్యటించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా నడపబడుతున్న నాటు కోళ్ల పరిశ్రమ పరిశీలన, ఇందిర మహిళా శక్తి సంఘాలతో ముఖాముఖి. కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి చాటాలనిమహిళను ఆర్థికంగా శక్తి మంతురాలుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ తో పాటు , ప్రజా ప్రభుత్వం ద్వారా ఆరు గ్యారెంటీల పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని మహిళా శక్తి ద్వారా మెదక్ జిల్లాలో 100 కోట్ల రుణాలు ఇవ్వడం లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు తెలిపారు. మహిళ క్యాంటీన్లు, క్యాటరింగ్, మీసేవ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు 3,500 నాటు కోళ్ల 45 రోజులు పెంపకం చేపట్టి మహిళా సంఘాల్లో ప్రతి మహిళకు 10, 20, 25, 100 చొప్పున నాటుకోళ్లను పంపిణీ చేయడ జరుగుతుందన్నారు.మహిళలకు నాటుకోడి



మాంసం పౌష్టిక ఆహారం అందుతుందన్నారు.మహిళలను ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చే చేస్తుంది అని తెలిపారు ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని మండల కేంద్రంలో మహిళలకు పౌల్ట్రీ ఫారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్,ఎంపీడీవో ఆనంద్,అడిషనల్ డిఆర్డిఓ ,సరస్వతి, డిపిఎం ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ

మునిపల్లి మేజర్ న్యూస్: మండలంలోని అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం నాడు సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి న సిలబస్, ప్రత్యేక తరగతులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగావిని ఉన్నత శిఖరాలకు ఎదగాలాన్నారు. ముఖ్యంగా త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో 100కు 100శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. మధ్యాహ్న భోజన విషయంలో విద్యార్థులకు



నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన వెంట హెచ్ ఎం సాబీర్ అలీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మంత్రి దామోదర రాజనరసింహకి

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్



అమీన్ పూర్ మేజర్ న్యూస్.....పేదల పాలిట పెన్నిధి, ఆపదల్లో స్నేహ హస్తం అందించే మనసున్న మహానుభావుడు, మనకు ఎంతో ఇష్టమైన నాయకుడు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి ఈ రోజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటానికి పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇన్చార్జి శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్, కాటా సుధా రాణి దంపతుల నేతృత్వంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సంగారెడ్డి పట్టణంలో మంత్రి నివాసానికి వెళ్లి, వారిని శాలువాతో సత్కరించి, పూలమాలలతో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్ చెరు, అమీన్ పూర్ కాంగ్రెస్ సభ్యులు తెలిపిన జన్మదిన శుభాకాంక్షలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, కౌన్సిలర్లు మల్లేష్, యూసఫ్, శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానం ఛైర్మన్ బి. సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీకాంత్ రావు, అమీనుపూర్ లక్ష్మణ్, పెద్ద మల్లేష్, ఎల్లయ్య, కౌన్సిలర్లు మల్లేష్, యూసఫ్, మాజీ వార్డు సభ్యులు ప్రకాష్, రవీందర్, గోపాల్ రెడ్డి మరియు చుక్కా రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రవీణ్, వాణి నగర్ మహేష్ గౌడ్, కృష్ణా యాదవ్, అనిల్ గౌడ్, దీపక్, భిక్షపతి, సాయి కాలని మల్లేష్, రాము, యాదులు, శ్రీకాంత్ మరియు కె.ఎస్.జి సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### డీఈవో ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి



మేజర్ న్యూస్,నంగునూర్: మద్యాహ్న భోజనం అందీ%శీ%చే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం నంగునూరు ఉన్నత పాఠశాలలో ఎంఇఓ తగిరెడ్డి దేశిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాన్న భోజన నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరుగుతున్న విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాలను దృష్టిలో పెట్టుకొని నిర్వహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో పరిసరాలతోపాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటిస్తూ వంటలు చేయాలని సూచించారు.కుళ్ళిన కూరగాయలు కాకుండా తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వాడాలని వారంలో మూడు సార్లు గ్రుడ్డును అందించాలని రెండు రోజులు ఆకు కూరలు తప్పనిసరి వండాలన్నారు. నాణ్యమైన నిత్యావసర సరుకులు ఉపయోగించలని మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం విద్యార్థులకు పెట్టాలని అన్నారు.వంట పాత్రలను శుభ్రంగా కడిగి వాడాలని అన్నారు,బియ్యాన్ని జల్లెడ పట్టి తుట్టెలు లేకుండా చూడాలని తెలిపారు. విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించి వడ్డన చేయాలని సూచించారు.ఈ సారి పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి గ్రేడు పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి రవీందర్ రెడ్డి,ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎంఈఓ బి.సత్తయ్య

కుకునూరుపల్లి, మేజర్ న్యూస్: గుణాత్మకమైన విద్యను అందించాలని మండల విద్యాధికారి బి.సత్తయ్య అన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విద్యార్థులకు విద్యాను అర్థమయ్యే విధంగా బోధించాలని తెలిపారు.వంటగదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని కార్మికులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా,శ్రీనివాస్ రెడ్డి రామచంద్ర,శంకర్ లు పాల్గొన్నారు.

# యోగ సాధనం సంపూర్ణ ఆరోగ్యం

## - భారతీయ శాస్త్రం ప్రపంచానికి మార్గం - మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : భారతీయ సంస్కృతిలో యోగ ఒక అద్భుత శాస్త్రమని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ చెప్పారు. సిద్దిపేట రూబీ నెక్లెస్ రోడ్డు ఆవరణలో గురువారం మున్సిపల్ అధికారులకు , సిబ్బందికి ఏర్పాటు చేసిన ప్రత్యేక యోగా శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అందరితో కలిసి సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజంలో రకరకాల కాలుష్యాలు పెరిగిపోతున్నాయని , అనారోగ్యాలు విస్తరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యోగ ఆసనాలు , ధ్యానం, ప్రాణాయామాలు వీటిని ఎదుర్కోవడానికి తగిన శక్తినిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. రకరకాల ఒత్తిడిల నుంచి విముక్తి కావడానికి యోగా మంచి సాధనమని చెప్పారు. సిద్దిపేట జిల్లా యోగాసనా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్ మాట్లాడుతూ భావితరాన్ని కబళిస్తున్న అనారోగ్యాల నుంచి రక్షించడానికి యోగా చక్కటి మార్గమని చెప్పారు. ఆరోగ్య సిద్దిపేట లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని, వారు ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతామని అన్నారు. సిద్దిపేటను అన్ని రంగాల్లో అగ్రగామి గా నిలుపుతూ అవార్డులను గెలుచుకోవడానికి పనిచేస్తున్న



మున్సిపల్ సిబ్బందికి ఉచితంగా యోగ శిక్షణ ఇస్తామని చెప్పారు. జాతీయ యోగ అవార్డు గ్రహీత ప్రముఖ యోగ గురువు తోట సతీష్ – సంధ్యల ఆధ్వర్యంలో సూక్ష్మయోగ, ఆసనాలు ,ఆనంద యోగ , ప్రాణాయామం మొదలగు అంశాల్లో శిక్షణ జరిగింది .ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన యోగ ఆకట్టుకున్నది వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, యోగ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ చిప్ప ప్రభాకర్, స్వామి, కరుణాకర్ రెడ్డి , నరేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ మండల యూత్ అధ్యక్షుడిగా విదర్శన్ రెడ్డి



రాయికోడ్, మేజర్ న్యూస్: రాయికోడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా విదర్శన్ రెడ్డి ఎన్నికైనారు ఈ మేరకు మంత్రి దామోదర రాజనర్సింహ అధికంగా ఉత్తర్వులు జారీ చేశారని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మంత్రి దామోదర జన్మదిన వేడుకలో అధికారంగా తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యూత్ అధ్యక్షుడు విదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మండల యువత సహకరించిన తన మీద ఉన్న నమ్మకంతో ఈ పదవి అందించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు తన వంతుగా ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందేలా కృషి చేస్తూ పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని తెలిపారు ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరు పాల్గొన్నారు

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : ఆరోగ్యశాఖ మంత్రి దామోదర

**- నర్సింగ్ కళాశాలలో ప్రారంభించిన మంత్రి దామోదర**
**జోగిపేటలో ఘనంగా జన్మదిన వేడుకలు**

ఆందోల్ మేజర్ న్యూస్ : : అందోల్ నియోజకవర్గ ప్రజలకు ఇకపై మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. ఇవాళ ఆయన సంగారెడ్డి జిల్లా ఆందోల్ లో 100 పడకల ఆస్పత్రి, 50 బెడ్ల మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కేర్ సెంటర్, నర్సింగ్ కాలేజీ, విద్యార్థుల హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హాస్పిటల్ను జిల్లా ఆస్పత్రి స్థాయిలో అభివృద్ధి చేసి, ఏడాదిలో సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. కొత్త దవాఖానలో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు, ఎక్విప్ మెంట్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గర్భిణులు ఇకపై సంగారెడ్డి వరకూ వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. నర్సింగ్ విద్యను అభ్య సించాలని ఆశిస్తున్న విద్యార్థుల కలను నెరవే రుస్తూ ఆందోల్ లో నర్సింగ్ కాలేజీని ప్రారంభించామన్నారు. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి కాలేజీకి నూతన భవనాన్ని నర్సింగ్ విద్యార్థులకు హాస్టల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తా మని మంత్రి స్పష్టం చేశారు. ఏడాది కాలంలోనే నియోజకవర్గానికి సుమారు రూ.600 కోట్ల నిధులు తీసుకొచ్చామని తెలిపారు. ఘనంగా జన్మదిన వేడుకలు మంత్రిదామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు జోగిపేటలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద కౌన్సిలర్ చిట్టిబాబు ఆధ్వ



ర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు మంత్రి హాజరయ్యారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీకేక్కు కట్ చేశారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేశారు. అంతకుముందు సంగారెడ్డి నుంచి జోగిపేటకు వస్తున్నక్రమంలో దారి పొడుగునా శివ్వంపేట, తాడా దాన్ పల్లి చౌరస్తా, చౌటకూర్ వద్ద పార్టీ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. జోగిపేట పట్టణంలో జరిగిన వేడుకల్లో ఎంపీ సురేశ్ షెట్కార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిప ల్ చైర్మన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేలను కాపాడుకోవాలి ఏ ఓ. మల్లేశం



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం సందర్భంగా గురువారం రోజున మండల కేంద్రం లో నేలను కాపాడుకోవడానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే భూసార పరీక్ష భూసార పరీక్ష కోసం నమూనా ఏ విధంగా సేకరించాలో రైతులకు మండల వ్యవసాయ అధికారి మల్లేశం వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు మరియు ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొనడం జరిగింది.

## హరీష్ రావు ని ఎదుర్కొనే దమ్ము లేక అక్రమంగా అరెస్టు చేశారులి ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి మాజీ మంత్రులు కేటీఆర్ మరియు హరీష్ రావు గురించి మేము దేనికైనా సిద్ధమేనని వారి గురించి నేను ప్రాణాలు ఇవ్వడానికైనా ఎన్ని పోరాటాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నానని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గురువారం ప్రెస్ మీట్ ద్వారా తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని ఎదుర్కొనే దమ్ము లేకనే రేవంత్ రెడ్డి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా ఆయనని అరెస్టు చేసింది అని రేపు డిసెంబర్ 9 తారీకు నుండి అసెంబ్లీ మొదలవుతుంది కాబట్టి వీళ్ళు అసెంబ్లీకి వచ్చి మేము చేస్తామని చెప్పి రైతులను మోసం చేసిన రైతు రుణమాఫీ మరియు రైతుబంధు ఇవ్వలేమని మరియు ప్రజా సమస్యలపై మమ్మల్ని నిలదీస్తారు అని భయపడి వారు మాజీ మంత్రి ని అక్రమంగా అరెస్టు చేశారని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మండిపడ్డారు.మీరు ఎన్ని తప్పుడు ఆరోపణలు పెట్టిన ఎన్ని కేసులు పెట్టి అరెస్టులు చేసిన హరీష్ రావు ని మా టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు నీ కడిగిన ముత్యములే బయటకు వస్తారని వచ్చాక అసెంబ్లీలో ఈ ముఖ్యమంత్రి ఈ ప్రభుత్వంపై ధ్వజమెత్తుతారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఖేడ్ మండల తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విట్టల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ , కౌన్సిలర్ అభిషేక్ షెట్కర్ వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్ మాజీ సర్పంచులు వెంకన్న, రాజు, నాయకులు చింటూ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా పథకాలు అందజేత

### కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించేసిన ఎమ్మెల్యే





నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నారాయణఖేడ్ మరియు నిజాంపేట్ మండలలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మొత్తం 59 చెక్కులను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు నారాయణఖేడ్ మండలానికి సంబంధించిన మొత్తం 40 మంది లబ్ధిదారులు మరియు నిజాంపేట్ మండలానికి చెందిన 19 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతు పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారు గత బిఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా అలా కాకుండా మ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు చేసే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకొని దీవించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. అధికారం వచ్చిన వెంటనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం వంశం చేసిన అప్పులను మరియు ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట నిజాంపేట్ మండల ఎమ్మార్వో మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ కౌన్సిలర్లు మాజీద్ హన్మాండ్లు రమేష్ చౌహాన్ వినోద్ పాటిల్ మాజీ ఎంపిటిసి పందరి రెడ్డి ముంతాజ్ సెట్ లింగా రెడ్డి మాణిక్యం నారాయణ మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి రాధ కిషన్ సెట్ శ్రీకాంత్ బాబ్యా నాయక్ హన్మంతు అంజి రెడ్డి సంగమేష్ హన్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ సర్దార్ పందరి జ్ఞానేశ్వర్ నాయకులు తదితర మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాటలో ప్రయాణిస్తుంది

**- మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతుంది - సిద్దిపేట బస్ డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి**

సిద్దిపేట:మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మెదక్ రీజియన్-సిద్ధిపేట డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ విజయోత్సవాలు సిద్దిపేట పట్టణంలోని స్థానిక బస్ డిపో ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ విచ్చేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి గత డిసెంబర్ 9 నుండి ఈ డిసెంబర్ 9 వరకు టిజిఎస్ఆర్టిసి ప్రగతి నివేదిక చదివి వినిపించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ ఉచిత బస్ ప్రయాణం పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు టిజిఎస్ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసి 3856.40 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని సిద్దిపేట జిల్లాలో నవంబర్ 24 వరకు మొత్తం 3.65 కోట్ల మంది మహిళలు టిజిఎస్ఆర్టిసిలో ఉచిత ప్రయాణం చేసి 132.66 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారన్నారు.ఈ మహాలక్ష్మి ప్రయాణం ద్వారా రోజుకు సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా బస్సులలో ప్రయాణించే ప్రయాణీకుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగి లక్షా అరవై వేలకు చేరిందని గతంలో ఈ సంఖ్య కేవలం ఒక లక్ష లోపే ఉండేదని చెప్పారు.ఈ సంవత్సర కాలంలో పెరిగిన ప్రయాణీకుల సంఖ్య దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా 1,389 కొత్త బస్సులు కొనడం అందులో మహాలక్ష్మి పథకం కొరకు 822 కేటాయించడంతో పాటు సిద్ధిపేట డిపో కు 9,దుబ్బాక 7, హుస్నాబాద్ 7,గజ్వేల్,ప్రజ్ఞాపూర్ కు 13 కొత్త బస్సులు కేటాయించామని చెప్పారు.ఈ సంవత్సర కాలంలో సిద్ధిపేట డిపో నుండి కేవలం విద్యార్థుల కోసం అదనంగా 4 బడి బస్సులు పెంచడంతో పాటు మొత్తం బస్సుల సంఖ్య 13 కు పెంచామన్నారు.

ఈ సంవత్సర కాలంలో సిద్ధిపేట డిపో నుండి అదనంగా పెంచ బడిన బస్సుల ట్రిప్పులు నంగునుర్,ఐనాపూర్-గురువన్నపేట,మగ్దుంపూర్,ఇర్కోడ్ రూట్లలో అదనంగా మొత్తం 10 ట్రిప్పులతో ,3-బస్సులు పెంచామని తెలిపారు. అదే విధంగా మెదక్,కామారెడ్డి రూట్లలో ప్రయాణికుల సౌకర్యార్థం



ఎక్స్ ప్రెస్ బస్సులు నడుపుతున్నామన్నారు.వివాహాది శుభ కార్యాలకు,విహార యాత్రలకు అద్దెకు ఇచ్చే బస్సుల చార్జీలను గణనీయంగా తగ్గించామని బస్సు స్టేషన్ లలో ప్రయాణీకుల సౌకర్యార్థం మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు,ప్రయాణీకుల విలువైన సమయాన్ని ఆదా చేయడం కోసం గమ్యం యాప్ ను ప్రవేశ పెట్టి ప్రయాణీకులు ఎదురుచూసే అవకాశం లేకుండా చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలుష్య రహిత రవాణా కొరకు 2,500 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టామని ఈ మహాలక్ష్మి పథకం ఫలితంగా గతంలో నష్టాలలో ఉన్న సంస్థ నష్టాలను పూర్తిగా అధిగమించి లాభాల బాటలో ప్రయాణిస్తుందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు కష్టపడి డిపోలను లాభాల బాటలో పయనింప చేసినందుకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మహిళా శక్తిని కీర్తిస్తూ ఇంట్లోని మహిళ సహకరిస్తే ఆ ఇంటి యజమాని అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తాడని దానికి తనను ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవచ్చునన్నారు.ఆర్టీసీ ఉద్యోగులకు ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎస్.మహేశ్వరి,అసిస్టెంట్ ఇంజనీర్ రంజిత్ కుమార్,దుబ్బాక ఇంచార్జి కనక లక్ష్మి,సూపర్ వైజర్లు,వివిధ విభాగాల ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవ వేడుకలు

అక్బర్ పేట / భూ%శీ%పల్లి, మేజర్ న్యూస్ : ప్రపంచ మృత్తిక దినోత్సవ పురస్కరించుకొని అక్బర్ పేట్ భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ క్లస్టర్ లోని రైతు వేదికలో గురువారం రోజున వివిధ గ్రామాలకు చెందిన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సత్యాన్వేష్ మరియు విస్తరణ అధికారి మహేష్ రైతులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నేల ప్రాముఖ్యత నేలలోని పోషకాలు ప్రాముఖ్యత మరియు నేల సారవంతత కోల్పోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరంగా తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విస్తరణ అధికారి మట్టి నమూనాలు ఏ విధంగా తీయాలో మట్టి నమూనా ప్రాముఖ్యత మట్టి నమూనా తీసుకోవడంలో జాగ్రత్తలు రైతులకు వారి పొలాల దగ్గర వెళ్లి ప్రయోగాత్మకంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది . రైతులకు వరి కోసిన తర్వాత వరి



కొయ్యలను తగలబెట్టడం వలన జరిగే నష్టాలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సవివరంగా తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మొనగారి రమేష్, రవీందర్, రామస్వామి, బిక్షపతి ,బాలస్వామి, బాబు, స్కైలాబ్, నర్సింలు ,పెంటయ్య బొగ్గుల రాములు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఎస్సై పరశురాం



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన నక్క బాల పోచయ్య గత 20 ఏళ్లుగా స్థానిక పోలీస్ స్టేషన్ లో స్లీపర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ఆయన భార్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న ఎస్సై పరశురాం గురువారం రోజున పిఎస్ సిబ్బంది తో కలిసి 11 వేల ఆర్థిక సహాయం తో పాటు 25 కేజీల బియ్యం అందజేశారు.

# వైద్య,ఆరోగ్య శాఖ మంత్రికి శుభాకాంక్షల వెల్లువ



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిడబ్ల్యూసి మెంబర్ రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను గురువారం తన నివాసంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుండేటి శ్రీనివాస్.ఈ సందర్భంగా రాజ నర్సింహను గజమాలతో ఘనంగా సత్కరించి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా విశేషమైన సేవలందించి ప్రజల ఆదరాభిమానాలు చూర గొనాలని వారు నిండు నూరేళ్లు కలకాలం ఆనందంగా జీవించాలని,తన సేవలతో రాష్ట్ర ప్రజలు కూడా ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు గుండేటి శ్రీనివాస్.

# రసాయన ఎరువులతో ముప్పు

**-ఏఓ సంతోష్**

**-ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన..**



బెజ్జంకి,సూర్యన్యూస్: పంటల సాగులో వినియోగించే రసాయన ఎరువులతో భూములకు ముప్పెనని ఏఓ సంతోష్ సూచించారు.ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లోని రైతు వేదికల్లో నేల పరిరక్షణ,ఎరువుల యాజమాన్యం,మట్టిలోని మిత్ర జీవుల సంరక్షణ పద్దతులు,పంటల దిగుబడులకు అనుగుణంగా ఉపయోగపడే పోషక విలువలు,పరిమాణం కోసం వ్యవసాయ భూముల్లో మట్టి నమూనాల సేకరణ పై ఏఓ సంతోష్,ఏఈఓలు రైతులకు అవగాహన కల్పించారు.ఏఈఓలు,రైతులు పాల్గొన్నారు.

# అక్రమకేసులు, అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**- నిర్భంధాలతో ప్రశ్నించే గొంతులను ఆపలేరు - మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్ దుర్మార్గం**
**- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



గజ్వేల్ మేజర్ న్యూస్ : అక్రమ అరెస్టులు, కేసులతో రేవంత్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని, నిర్భందాన్ని ప్రయోగించి ప్రశ్నించే గొంతులు నొక్కెయాలని ప్రయత్నిస్తున్నదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు.ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పాలనలో అడుగడునా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ విలువల్ని మంటగలుపుతుందని అన్నారు.ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఏడో గ్యారంటీ అని మాట్లాడిన రేవంత్ రెడ్డి మాటలు నీటి మీద రాతలే అయ్యాయని ఏద్దేవా చేశారు. కేవలం ప్రతిపక్ష నాయకులను అదుపు చేసేందుకే పోలీసులు పని చేస్తున్నారని రాష్ట్రంలో శాంతి భద్రతలు గాలికొదిలేశారని అన్నారు. నిత్యం అనేక చోట్ల హత్యలు, మానభంగాలు, దోపిడీలతో రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరుగుతూ ఉండగా ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష నాయకులను వేధించేందుకే పోలీసులను వాడుతుందని అన్నారు.ఆరు గ్యారంటీలను ఆమలు చేసి ప్రజలకి సంక్షేమ ఫలాలను అందించాలని అనునిత్యం ప్రభుత్వాన్ని నిలాదీస్తున్న ప్రతిపక్ష నేతలను అక్రమ కేసులు పెట్టి వేదించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అయినా నిర్భంధాలు అరెస్టులు %ఎతీం% పార్టీకి కొత్త కాదని వీటన్నిటిని ఎదుర్కొనే పోరాడి తెలంగాణ సాధించామని అన్నారు. అక్రమ కేసులు అరెస్టులతో %ఎతీం% నేతల గొంతు నొక్కలేరని ఆరు గ్యారంటీలను ఆమలు చేసే వరకు అవిశ్రాంతంగా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని అన్నారు. ఈరోజు హుజురాబాద్ %ఎశ్రీఖ% కౌశిక్ రెడ్డి మీద అక్రమంగా కేసు నమోదు చేయడంతో సంగీభావం ప్రకటించడానికి వెళ్లిన హరీష్ రావు గారిని, మాజీ మంత్రులు %ఎశ్రీఖ% లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతులను ఆపివేయాలనుకోవడం మూర త్వమని ఇప్పటికైనా ఇటువంటి చర్యలను ఆపివేసి పాలనపై దృష్టి పెట్టాలని లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# పేదింటి పెళ్లికి లయన్స్ క్లబ్ చేయూత



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణం కేసిఆర్ నగర్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబం కూరపాటి పుష్ప, బాలరాజు దంపతుల పుత్రిక రుచిత వివాహానికి గురువారం యాభై కిలోల బియ్యం లయన్స్ క్లబ్ చైర్మన్ లగిశెట్టి నరసింహులు అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్మన్ లగిశెట్టి నరసింహులు మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు.అటువంటిది వివాహ సమయంలో ముఖ్యంగా పేదింటి పెళ్లి సందర్భంగా తాను ఈ సహకారం అందించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.స్థానిక పట్టణంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దీకొండ మహేష్,ఇప్పకాయల శ్రీహరి, అరగొండ మల్లేశం,గడ్డమీద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.